నగర నిజం దిన పత్రికలో
పని చేయుటకు రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది ఫోన్
నెంబర్ కు చేయగలరు.
8247467562
www.nagaranijam.com
nagaranijam@gmail.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

సంపుటి : 13 సంచిక : 60 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 23 శుక్రవారం,నవంబర్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## జూన్ 2న బీరప్ప దేవి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం

- సత్తయ్యకు ఆహ్వాన పత్రికను అందజేసిన కురుమ సంఘం నేతలు



ఇబ్రహీంపట్నం, మే 22 ( నగరనిజం ) : జూన్ 2న బాలాపూర్ లో జరగనున్న శ్రీ బీరప్ప దేవి - కామరాతి దేవి కళ్యాణ మహోత్సవానికి కురుమ సంఘం నాయకులు గురువారం టీజీకాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యను తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించారు. కురుమ సంఘం ప్రతినిధులు ప్రత్యేకంగా కొత్తకుర్మ సత్తయ్యకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ కురుమ సంఘం అధ్యక్షులు వనపరి బాబయ్య, కురుమ సంఘం ప్రతినిధులు కొండ్రు మల్లేశ్, గుండ్ల రమేష్, మేకల మల్లేశ్, ధనరాజ్, బండారి మనోహర్, రావుల మల్లేశ్, శ్రీకాంత్, సత్యనారయణ, మల్లేశ్, సంజీవ, లింగం, సత్తయ్య, రవి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి




కొల్లాపూర్ మే 22 (నగర నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం): తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ సిఐటియు (అనుబంధం) పాన్గల్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి. గ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకులు ఎల్లయ్య అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని. అర్హులైన కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని. అర్హులైన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని. గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వర్తింపచేయాలని. కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ అనేక రకాల సంక్షేమ పథకాలను మొదటి ప్రాధాన్యతగా గ్రామపంచాయతీ కార్మికులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న4,3 నెలల కనీస వేతనాలు చెల్లించాలని, బట్టలు, సబ్బులు ,నూనెలు, పనిముట్లు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ.... ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన కార్మికులకు వర్తించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం పాన్గల్ మండల నాయకులు నాగన్న బాలస్వామి తిరుపతయ్య సుగ్రీవుడు లాల్య చందు శివ చంద్రశేఖర్ వెంకటయ్య హరిజనయ్య, కురుమయ్య. తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు భారీ ఊరట

- పెండింగ్ బిల్లులు క్లియర్ చేసిన రేవంత్ సర్కార్
- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి



కందుకూరు,మే 22(నగర నిజం) :తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులను ఎట్టకేలకు సర్కారు మంజూరు చేసిందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ,రేవంత్ ప్రభుత్వం ప్రధానంగా10 లక్షల లోపు బిల్లులు క్లియర్ చేసిందని,ఇందుకోసం బుధవారం మొత్తంగా ఒకే రోజున153 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేసి నేటికీ బిల్లులు అందక మాజీ సర్పంచ్‌లు ఇబ్బందులు పడ్డారని,వైకుంఠ ధామాలు,పల్లె ప్రకృతి వనాలు,రైతు వేదికలు,డంపింగ్ యార్డులు,సీసీ రోడ్లు,అంతర్గత మురుగు కాలువలు మొదలగు అనేక కార్యక్రమాలు విడతలుగా వారివారి సొంత డబ్బులతో చేపట్టారని ఆయన తెలిపారు.చాలా కష్టపడి గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన సర్పంచుల బిల్లుల చెల్లింపుల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం జాప్యం చేయడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.ఈక్రమంలోనే పెండింగ్ బిల్లుల విషయమై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రాలు అందించినా కాగితాలకే పరిమితమయ్యాయని,గత ప్రభత్వం హయంలో గ్రామ పంచాయతీలకు భారీ మొత్తంలో నిధులు పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు.దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న 9990 బిల్లులు ఒకే రోజున క్లియర్ చేసిందన్నారు.2024 ఆగస్టు వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లుల నిధులకు ప్రాధాన్యం ఇచ్చిందని,ఇందుకు గాను ఒకే విడతలో10 లక్షల లోపు బిల్లులను సర్కారు చెల్లించిందని పేర్కొన్నారు.వీటితో పాటుగా ఎస్డీఎఫ్(ప్రత్యేక అభివృద్ధి నిధి) కింద చేపట్టిన వివిధ పనులకు రూ.85 కోట్లను సైతం విడుదల చేసిందని తెలియజేశారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి



- సీఎం కు ఘనంగా స్వాగతం పలుకుదాం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

నగర నిజం రిపోర్ట్. శ్రీను ఈనెల 23 న సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి అయినట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కార్ , జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, శాసనసభ్యులు సంజీవరెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొనే భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు.హెలిపాడ్ ను,సీఎం చేతుల మీదుగా ప్రారంభించే బసవేశ్వర విగ్రహం, నిమ్జ్ రోడ్, కేంద్రీయ విద్యాలయ భవనం, సభ స్థలంను మంత్రి దామోదర్ రాజనర్సింహ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... హెలిప్యాడ్ పనులు, ప్రజా వేదిక సభ వేదిక, వి ఐ పి గ్యాలరీ, మీడియా గ్యాలరీ ,వాహనాల పార్కింగ్ పనులు, రూట్ల వారీగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రణాళిక వివరాలు, గ్రీనరీ, స్టేజి ఏర్పాట్లు, స్టేజి అలంకరణ, పరిశుభ్రత, మిషన్ భగీరథ త్రాగునీరు, టాయిలెట్స్ అన్ని పనులు పూర్తి అయ్యాయన్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎస్పీ పంకజ్ పరితోష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ఆర్డీవోలు,జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమెజాన్ చేస్తున్న అభివృద్ధిపై సంతోషం వ్యక్తం చేసిన కందుకూరు ఎంపీడీవో సరిత







కందుకూరు,మే 22(నగర నిజం) :అమెజాన్ కంపెనీ ఆధ్వర్యంలో సెర్ప్ సంస్థ కందుకూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వాటిని అమలు చేయడంపై కందుకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరిత సంతోషం వ్యక్తం చేశారు.గురువారం మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో ఉన్న సున్నపు చెరువు కట్టను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, అమెజాన్ కంపెనీ కందుకూరు మండల పరిధిలోని మీరా?న్పేట్,బేగరీకంచ,కొత్తూరు, నేదునూరు,కొత్తగూడ గ్రామాల్లో నిర్వహిస్తున్న పాఠశాలల అభివృద్ధి అంగన్వాడి భవనాల నిర్మాణం,అంగన్వాడి అభివృద్ధిల కోసం ఫాంపండు పనులు, లైబ్రరీలు తదితర అభివృద్ధి పనులపై దృష్టి సారించడం ఎంతో గొప్ప విషయమని ఆమె పేర్కొన్నారు.ఇలాంటి సంస్థలు ముందుకు వచ్చి తన హాయంలో మరికొన్ని గ్రామాలను ఎంపిక చేసుకొని అట్టి గ్రామాల్లో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని సెర్ప్ ప్రతినిధులకు ఆమె సూచించారు.కొత్తగూడలోని సున్నపు చెరుపు అందాలను చూస్తుంటే మైమరిచిపోయే విధంగా చెరువు కట్టను వెడల్పు చేసి దసరముందు వచ్చే బతుకమ్మలను మహిళలు చెరువులో విడిచే విధంగా మెట్లు వేయడం మెట్ల పక్కన కంచె నిర్మించడం చెరువు రూపురేఖలు మారిపోయాయని ఆమె కొనియాడారు.ఈసందర్భంగా అమెజాన్ కంపెనీ ఇండియా డాటా చీఫ్ ఆదిత్య చౌదరి,హైదరాబాద్ డాటా సెంటర్ చీఫ్ శంకర్ లు మాట్లాడుతూ,తమ కంపెనీకి ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వీలు కల్పించిన పలు గ్రామాల ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వారు తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా 26 అంగన్వాడి సెంటర్ లు,16 పాఠశాలలు,88 ఫాంపండ్ పనులు,13 లైబ్రరీలు ఏర్పాటు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని వారు అన్నారు.కందుకూరు మండలంలో కొత్తూరులో గ్రంథాలయాన్ని నిర్మించి అందులో ఆ గ్రామస్తులు ప్రతిరోజు చదువుకొని యువతీ,యువకులు ఉద్యోగాలు సైతం సాధించారని వారు తెలిపారు.కందుకూరు మండల పరిధిలోని కొత్తగూడ సున్నం చెరువు అభివృద్ధిలో పాలుపంచుకున్నందుకు తమకు ఎంతో గర్వంగా ఉందని వారు తెలిపారు.చెరువు కట్టపునర్నిర్మాణానికి సెర్ప్ సంస్థ ప్రతినిధులు బృందంతో పాటు గ్రామస్తులు సైతం పాలుపంచుకోవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ జగదీష్,ఏఈ ఎంకే.హబీబ్ సెర్ప్ సిఎస్ఆర్ సెంటర్ హెడ్ తాతాజీ,పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి,సెర్ప్ ప్రతినిధి బృందం సురేష్, విక్రమ్,వంశీ,లత,లహరి,సుధాకర్,యాదగిరి, కొత్తగూడ గ్రామ మాజీ సర్పంచులు బొక్క మాధవరెడ్డి,రాయి చెట్టు యాదయ్య,సాద మల్లారెడ్డి,ఉపసర్పంచ్లు కుమ్మరి లక్ష్మయ్య, తాళ్ల పద్మమ్మ,అంగన్వాడి టీచర్ తల్లోజు సరస్వతి,గ్రామస్తులు సామ ప్రతాపరెడ్డి, బొక్క దామోదర్ రెడ్డి,లోకేశ్వర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,కుమ్మరి కృష్ణయ్య,బొక్క దేవేందర్ రెడ్డి, తాళ్ల బాలేష్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తాళ్ల నరసింహ,పిట్టల యాదయ్య,చీమల కృష్ణ,తాళ్ల అనిల్,తాళ్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ నాయకత్వంలో భారత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుంది

- ఎంపీ ఈటల రాజేందర్



వరంగల్ మే 22 (నగరనిజం న్యూస్ ) మోడీ నాయకత్వంలో భారత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ 106 అమృత్ స్టేషన్స్ ప్రారంభోత్సవం సందర్భంగా.. వరంగల్ రైల్వే స్టేషన్లో జరిగిన కార్యక్రమంలో ఈటల రాజేందర్ పాల్గొని ప్రసంగించారు. మోడీ గారి నాయకత్వంలో భారత్ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో దానికి సజీవ సాక్ష్యం ఈరోజు పునఃప్రారంభమైన రైల్వే స్టేషన్లు. ఎయిర్పోర్టులను తలపించే పద్ధతిలో రైల్వే స్టేశన్లు అభివృద్ధి చెందుతున్నాయి. స్వతంత్రం వచ్చినప్పుడు నుండి 2014 వరకు ఎంత అభివృద్ధి జరిగిందో ఈ పది సంవత్సరాల కాలంలో అంతకంటే వేగంగా అభివృద్ధి చెందుతుంది అని చెప్పడానికి సజీవ సాక్ష్యం చర్లపల్లి రైల్వే టెర్మినల్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, కాచిగూడ, నాంపల్లి ఇలా 106 రైల్వే స్టేషన్లు.రాష్ట్రాలు అభివృద్ధి చెందందే దేశం అభివృద్ధి చెందదు. రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఏవైనా ఉండొచ్చు కానీ అన్ని రాష్ట్రాలు సమగ్రంగా అభివృద్ధి చెందితే దేశం బాగుపడుతుందని చెప్పి మోడీ గారు భావిస్తున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రజలకు అంకితం చేస్తున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



## ముడవరోజు విజయవంతంగా ముగిసిన టీచర్ల శిక్షణ: మండల విద్యాశాఖ పానగల్



కొల్లాపూర్ మే 22 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్గల్ మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం మూడవరోజు విజయవంతంగా ముగిసింది. తెలుగు ఇంగ్లీష్ గణితము పరిసరాల విజ్ఞానం ఈ నాలుగు అంశాలపై జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్స్ చేత శిక్షణ ఇప్పించడం జరిగింది. తెలుగు ఇంగ్లీష్ భాషలకు సంబంధించి విద్యార్థులు ధారాళంగా చదవడం, చదివిన దాన్ని అర్థం చేసుకోవడం ప్రధాన లక్ష్యంగా ఉపాధ్యాయుల తరగతి బోధన ఉండాలని సూచించడం జరిగింది. అలాగే గణితంలో కూడా నాలుగు మౌలిక సామర్థ్యాలు కచ్చితంగా సాధించాలని చెప్పడం జరిగింది స్లో లెర్నర్స్ విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి తదనుగుణంగా బోధన వ్యూహాలను రూపొందించుకోవాలని చెప్పడం జరిగింది. ఉపాధ్యాయులందరూ చర్చలలో చక్కగా పాల్గొన్నారు

## పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి



కొల్లాపూర్ మే 22 ( నగరనిజం ప్రతినిధి ఎర్రంనాగేంద్రం) పానుగల్ మండల పరిధిలోని మహ్మదాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కళ్యాణ్ ఆహ్వానం మేరకు వారి చిన్నారుల పుష్పాలంకరణ వేడుకలు పాల్గొని చిన్నారిలను ఆశీర్వదించిన మండల మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ నాయక్, వెంకటయ్య నాయుడు, భాస్కర్ రెడ్డి, నరసింహ, వీరసాగర్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## ప్రతి ఉపాధ్యాయుడు తమ భోధనా నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి

- రాష్ట్ర విద్యాశాఖ అదనపు డైరెక్టర్ లింగయ్య



నాగర్ కర్నూల్ జిల్లా మే 22 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ప్రతి ఉపాధ్యాయుడు తమ భోధనా పద్దతులను కాలానికి అనుగుణంగా మెరుగు పరుచుకోని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా అవసరం ఉందని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్య ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు లీడర్ సీఫ్ క్వాలిటీ మరియు కంటిన్యూఎస్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ పై కొనసాగుతున్న శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఆయన సందర్శించి, శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంగూరు మండల ఉపాధ్యాయులను ఉద్దేశించి అడిషనల్ డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ లింగయ్య దిశానిర్దేశం చేశారు.

**• ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా ఉపాధ్యాయులందరూ ఈ 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని పిలుపునిచ్చారు. టీచర్లందరూ ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని విద్యా ప్రమాణాల పరంగా ముందువరుసలో నిలబెడతారనే నమ్మకం, విశ్వాసం తనకు ఉందని ఆయన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలు, విద్యా వ్యవస్థ బలోపేతానికి సంవత్సరానికి 17 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 16 లక్షల 80 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.1 లక్షా 10 వేల మంది ఉపాధ్యాయులు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు మరింత సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వహించేలా కృషి చేయాలని సూచించారు.ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విధిగా తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు తమ పర్యవేక్షణలో మెరుగైన బోధన పద్ధతులను ఉపాధ్యాయులు అవలంబించేలా చూడాలని సూచించారు. టీచర్లు తమ బెస్ట్ ప్రాక్టిసెస్ ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచి, ప్రభుత్వ పాఠశాల నమోదును కూడా పెంచాలన్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంచడానికి ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమానికి అత్యధిక ప్రాముఖ్యతనిచ్చి విద్యార్థులందరూ ధారాళంగా చదవడం, రాయడం వంటి అంశాలపై ఉపాధ్యాయులందరూ ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి బరపటి వెంకటయ్య, టెస్ట్ బుక్ మేనేజర్ మానపాడు నరసింహ, వంగూరు మండల ఎంఈఓ మురళి మనోహరా చారి, డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పర్యటించారు



ఖమ్మం:మే,22, (నగరనిజంప్రతినిధి): నేలకొండపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పర్యటించారు.పర్యటనలో భాగంగా రాజారాంపేట గ్రామానికి చెందిన కుండా సీతయ్య,నాగమణిల కుమార్తె హేమ,వివాహ మహోత్సవ సందర్భంగా ముందస్తుగా జరిగే సాంప్రదాయ వేడుకకు హాజరై నూతన వధువును ఆశీర్వదించిన పాలేరు మాజీ శాసనసభ్యులు శ్రీకందాళ ఉపేందర్ రెడ్డి .అనంతరం హనుమాన్ జయంతి సందర్భంగా ఆ గ్రామంలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం చెరువుమాదారం గ్రామానికి చెందిన పోతుల బ్రహ్మం అంజమ్మ కుమార్తె హేమలత వివాహ మహోత్సవం సందర్భంగా ముందస్తుగా జరిగే సాంప్రదాయ వేడుకకు హాజరై నూతన వధువును ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్న%శీ% బ్రహ్మయ్య ,బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంబురు దయాకర్ రెడ్డి భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం,మే 22, ( నగర నిజం బ్యూరో ):ఎదులాపురం మున్సిపాలిటీ, పెద్దతండాకి చెందిన బోడా.భద్రు(లేటు) బుజ్జిల కుమారుడు రవి , సుష్మల వివాహ వేడుక కార్యక్రమం పెద్దతండా నందు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు బహుకరించి, నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని వధూవరులను ఆశీర్వదించారు.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్నచారి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ధారావత్.రామ్మూర్తి ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.కిషోర్ బానోత్.హరినాథ్ పూల్య సుమన్ నగేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తొండుపల్లి లో కరెంటు షాక్‌తో యువకుడితో పాటు గేదెలు మృతి

- వ్యవసాయ పొలం వద్ద రెండు గేదలకు కరెంటు షాక్
- గేదెలను రక్షించబోయి ప్రాణాలు కోల్పోయిన శేఖర్ యాదవ్
- రెండు నెలల క్రితమే శేఖర్ యాదవ్ కు వివాహం
- తొండుపల్లిలో విషాదం







రాజేంద్రనగర్, మే 22(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వ్యవసాయ పొలం వద్ద రెండు గేదెలకు విద్యుత్ షాక్ తగలడంతో వాటిని రక్షించబోయి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ప్రమాదంలో రెండు గేదెలతో పాటు శేఖర్ యాదవ్ (30) అనే యువకుడు మృత్యువాత పడడం ఆ కుటుంబంలో తీవ్రవిషధాన్ని నింపింది. ఈ ఘటన తొండుపల్లి రైల్వే లైన్ సమీపం లోని వ్యవసాయ క్షేత్రం వద్ద గురువారం నాడు చోటుచేసుకుంది. స్థానికుల తో పాటు శంషాబాద్ రూరల్ పోలీసుల కథనం ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి గ్రామానికి చెందిన శేఖర్ యాదవ్ కు రెండు నెలల క్రితం వివాహమైంది. అయితే గురువారం నాడు తొండుపల్లి రైల్వే లైన్ సమీపంలోని తమ వ్యవసాయ పొలం వద్ద శేఖర్ యాదవ్ పొలంపల్లిలో నిమగ్నమై ఉన్నాడు. అయితే ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగలడంతో రెండు గేదెలు విలవిలలాడాయి. ఇది గమనించి గేదెలను రక్షించబోయిన శేఖర్ యాదవ్ సైతం విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో రెండు గేదెలతో పాటు శేఖర్ యాదవ్ ప్రాణాలు కోల్పోయాడు. శేఖర్ యాదవ్ కు రెండు నెలల క్రితమే వివాహం కావడంతో ఆ కుటుంబం లో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న శేఖర్ యాదవ్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మరోవైపు సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలాన్ని సందర్శించినా శంషాబాద్ రూరల్ పోలీసులు..... శేఖర్ యాదవ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంషాబాద్ రూరల్ సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు.

## -శేఖర్ యాదవ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి - బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్

- శేఖర్ యాదవ్ కుటుంబ సభ్యులకు పరమేష్ గౌడ్ ప్రగాఢ సానుభూతి



రాజేంద్రనగర్, మే 22(నగరునిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో గేదెలతో పాటు ప్రాణాలు కోల్పోయిన శేఖర్ యాదవ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండ పరమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. రెండు నెలల క్రితమే వివాహం అయిన శేఖర్ యాదవ్ అనుకోకుండా జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం పట్ల పరమేష్ గౌడ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మరోవైపు శేఖర్ యాదవ్ కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. గురువారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి వ్యవసాయ పొలం వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో రెండు గేదెలు మృత్యువాత పడడంతో పాటు వాటిని రక్షించబోయి శేఖర్ యాదవ్ అనే యువకుడు మృతి చెందడం విచారకరమన్నారు. సమాచారం తెలిసిన వెంటనే ఆయన ఘటనా స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కొండ పరమేష్ గౌడ్.... విద్యుత్తు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన శేఖర్ యాదవ్ ది నిరుపేద కుటుంబం అన్నారు. మూగజీవాలను రక్షించబోయి శేఖర్ యాదవ్ విలువైన ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. శేఖర్ యాదవ్ మృతితో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి రెండు గేదెలతో పాటు ప్రాణాలు కోల్పోయిన శేఖర్ యాదవ్ కుటుంబ సభ్యులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కొండా పరమేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. శేఖర్ యాదవ్ కుటుంబాన్ని ఆదుకునే విషయాన్ని స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

## గురుకులాలను ఎత్తివేస్తే ఉద్యమిస్తాం - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్

- గురుకులాల ఎత్తివేత నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్
- గురుకులాలను ఎత్తివేస్తే రాష్ట్ర వ్యాప్తంగా తప్పవని ప్రణయ్ హెచ్చరిక




రాజేంద్రనగర్, మే 22(నగరనిజం ప్రతినిధి):తెలంగాణలో 12 గురుకులాల ఎత్తివేత నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వం తెలంగాణలో 12 గురుకులాల ఎత్తివేత నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో నిరుపేదల సంక్షేమం కోసం ఏర్పాటు అయిన గురుకుల కళాశాలలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తోందని ప్రణయ్ ఆరోపించారు. రాష్ట్రంలో కార్పొరేట్ కళాశాలల ఫీజుల దోపిడీ నేపథ్యంలో ఏర్పాటైన గురుకుల కళాశాలలు నిరుపేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థులు గురుకుల కళాశాలలో చదువుకుంటున్నారని చెప్పారు. ఈ తరుణంలో ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలను ఎత్తివేయాలని నిర్ణయించడం కార్పొరేట్ విద్యా సంస్థలకు చేయూతనివ్వడమేనని కత్తుల ప్రణయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం గురుకుల కళాశాలలను మూసివేస్తే నిరుపేద విద్యార్థులు రోడ్డున పడతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రాష్ట్రంలో 12 గురుకుల కళాశాలలను ఎత్తివేయాలని తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రణయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం గురుకుల కళాశాలల ఎత్తివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని మొదలు పెడతామని ప్రణయ్ తీవ్రంగా హెచ్చరించారు.

## మృతి చెందిన యువ ఒగ్గు కళాకారుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 22:::మృతి చెందిన యువ ఒగ్గు కళాకారుడు కుటుంబానికి నాందార్పూర్శ్రీ మల్లిఖార్జున ఒగ్గు కళ సేవా సమితి బృందం తరపునఆర్థిక సహాయం అందజేసారు. వికారాబాద్ జిల్లా యాలాల మండలం పగిడిపల్లి గ్రామంలో యువ ఒగ్గు కళాకారుడు కుర్వ నవీన్ కుమార్ మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి నాందార్పూర్శ్రీ మల్లిఖార్జున ఒగ్గు కళ సేవా సమితి బృందం తరపున రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాందార్ పూర్శ్రీ మల్లిఖార్జున ఒగ్గు కళ సేవా సమితి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఓగ్గు బీరప్ప, రాఘవేందర్, నవీన్, నితిన్, మహేష్, తుల్జప్ప, నర్సిములు, మహేష్, ప్రసాద్, భాను, భార్గవ్, శివ తదితరులు ఉన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,

**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**

# అంబెడ్కర్ మా నాయకుడని ప్రప్రథమంగా ప్రకటించిన నేత భాగ్యారెడ్డివర్మ

- డా. ముప్పారం ప్రకాశం




(నగర నిజం )నగర నిజం రిపోర్ట్ శ్రీను మే 22, 2025. సంగారెడ్డి: భారత దేశ బహుజన సమాజానికి అంబేద్కర్ నాయకుడని ప్రప్రథమంగా ప్రకటించిన మహానేత భగ్యరెడ్డివర్మ అని సాహసం రాష్ట్ర అధ్యక్షులు డా ముప్పారం ప్రకాశం అన్నారు.భగ్యరెడ్డివర్మ 137వ జయంతి వేడుకలను సంగారెడ్డి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి అధ్యక్షతన నేను జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం మాట్లాడుతూ అంబెడ్కర్ ఈ దేశానికి రాకముందే హైదరాబాద్ కేంద్రంగా సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక ఉద్యమానికి శ్రీకారం చుట్టి, అనునిత్యం అన్ని కులాల ప్రజలకు విద్యా నిందించిన వైతాళికుడని ఈ దేశ ప్రజల కోసం భవిష్యత్తు దిక్సూచి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆనాడే భగ్యరెడ్డివర్మ ప్రకటించిన మహానేత అని అన్నారు. ప్రభుత్వాలు మహనీయుల జయంతి ఉత్సవాలను జరుపుతునె వారి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని ఈ విషయం బహుజన ప్రజా సంఘాలు గుర్తించకపోతే అగాధం లోనికి నెట్టేయబడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదికారులు రాజకీయ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగాసిపిఐ పార్టీ మేడిపల్లి మండల 4వ మహాసభ

- మండల కార్యదర్శిగా రచ్చ కిషన్ ఏకగ్రీవ ఎన్నిక






మేడిపల్లి,మే22(నగరనిజం):మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరా నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో గురువారం సిపిఐ పార్టీ మేడిపల్లి మండల 4వ మహాసభ ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ మహా సభ రచ్చ కిషన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహాయ కార్యదర్శి జి దామోదర్ రెడ్డి, ఉమామహేష్,నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె లక్ష్మీ హాజరవ్వడం జరిగినది. జిల్లా సహాయ కార్యదర్శిలు జి దామోదర్ రెడ్డి, ఉమా మహేష్ మాట్లాడుతూ.... సిపిఐ పార్టీ పేద ప్రజల ప్రక్షాను నిలబడుతూ... ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులను,కర్షకులను వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న, 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీ ఉన్నదని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి చేసి వేలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత చరిత్ర కమ్యూనిస్టులది అన్నారు.



భగత్ సింగ్ నగర్ గుడిసెలలో పేదల ఇళ్లపై రెవెన్యూ అధికారులు, వానలకు కూలిన గుడిసెలు వాటిని మరమ్మతులు చేసుకుంటే రెవెన్యూ అధికారులు వెళ్లి వారిపైచర్యలుతీసుకుంటున్నారని, అలాంటి చర్యలు మానుకోవాలనితెలియజేశారు.భూకబ్జాదారులు చేస్తున్న కబ్జాలను చూసి చూడనట్టు వదిలేసి పేద ప్రజలు 20 సంవత్సరాల నుంచి వేసుకున్న గుడిసెలను మరమ్మత్తులు చేసుకుంటే వాటిపై చర్యలు తీసుకోవడం మానాలని కోరారు.

- మేడిపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

మేడిపల్లి సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా రచ్చ కిషన్,సహాయ కార్యదర్శిగా సిహెచ్ మాధవి, జి నాగరాజు లను ఎన్నుకోవడం జరిగింది. కౌన్సిల్ సభ్యులుగా జె లక్ష్మి, కే ప్రమీల, మహాలక్ష్మి,దండు రమేష్, మాచర్ల కనకయ్య, భూతం ఐలయ్య, రచ్చ శ్యామ్, నర్సమ్మ, ఉప్పల కొమురయ్య, బాపరాజు, దండు మదర్, భూతం నరేష్, రమతారా, లక్ష్మమ్మ, ఎం విజయ్, నాగమణి, ఎండి అన్వర్, జ్యోతి, సోమయ్య, సైదులు, తమన్నా, మాధవ్, ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగినది.

# నర్సప్ప గూడ, అంతిరెడ్డి గూడ, జంగోనీగూడ గ్రామాలలో ఘనంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి,



షాద్నగర్ ప్రతినిధి మే 22 నగర నిజం నందిగామ పరిధిలోని నర్సప్పగూడ, అంతిరెడ్డి గూడ, జంగోనీగూడ గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడబ్ల్యుసి నేత వంశీ చంద్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు నరసప్ప గూడ గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడబ్ల్యుసి నాయకులు వంశీచంద్ రెడ్డి కార్యక్రమంలో ప్రసంగిస్తూ.. అనడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో నేడు ప్రజలు సమానత్వ ఫలాలను అందుకుంటున్నారని గుర్తు చేశారు. రాజ్యాంగమే లేకపోతే ఎన్నో దుష్పరిణామాలు జరిగేవని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం పుణ్యమా అని బడుగు బలహీన నిరుపేదలు అన్ని వర్గాల వారు సంఘంలో ఒక గొప్ప గుర్తింపు పొందుతున్నారని అన్నారు. ఆర్థిక రాజకీయ సామాజిక అనేక రంగాలలో సమాన ప్రతిఫలాలు అందుతున్నాయని అన్నారు. అట్టడుగు వర్గాలు బడుగు బలహీన వర్గాలు నేడు రాష్ట్రపతి గవర్నర్ ముఖ్యమంత్రి ప్రధానమంత్రులు అత్యున్నత పదవులు పొందుతున్నారంటే రాజ్యాంగం గొప్పతనం అని వంశీ రెడ్డి వివరించారు. ఈ దేశంలో మహాత్మా గాంధీని దేశ ప్రజలు దేవుడిలా కొలుస్తారని, అదేవిధంగా బిజెపి పార్టీ మాత్రం గాంధీని చంపిన గాడ్సేను దేవుడిలా కొలుస్తారని విమర్శించారు. దయ్యాలను దేవుళ్ళ కొలుస్తున్న బిజెపి, దేశ స్వాతంత్రం కోసం పనిచేసిన మహనీయులను దేవుళ్ళలా కాంగ్రెస్ పార్టీ కొలుస్తుందని ఈ సందర్భంగా వంశీచంద్ర రెడ్డి అన్నారు.కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎండనక వాననక పాదయాత్ర చేశారని ఆయన చూపిన మార్గంలో నేడు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయని వంశీ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణ రెడ్డి, వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు నర్సింహులు, జే సుదర్శన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, రజనీత వీరేందర్ గౌడ్, పాండురంగారెడ్డి, శ్రీను నాయక్,అందె మోహన్ శ్రీకాంత్ రెడ్డి,వీరశం, రాజు,కృష్ణ రెడ్డి నందిగామ మాజీ ఎంపీటీసీలు ,కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ,చంద్ర పాల్ రెడ్డి, నర్సప్ప గూడ మాజీ ఎంపిటిసి యాదగిరి గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేపల్లె శంకరయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, నవపేట్ రవీందర్ గౌడ్, శ్రీశైలం గౌడ్, విగ్నేష్ రెడ్డి దేపల్లె రవీందర్ గౌడ్,, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీను,సీతారాం, అన్వర్, శ్రీహరి గౌడ్, ప్రవణ్,శ్రీశైలం, యదయ్య, నర్సప్పగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు జగ్గ శేఖర్, మాజీ ఉపసర్పంచ్ నీరటి అశోక్, నీరటి రవీందర్, చేగుర్ ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల బుచ్చయ్య, మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, జట్టా శ్రీశైలం, బుగ్గ నరసింహ, చిర్ర నరసింహ, జాలగూడెం రాజు, యాదయ్య, బి సతీష్ గౌడ్, ఎం భాస్కర్ గౌడ్, పబ్బే శ్రీశైలం, పబ్బే రవితేజ, మొగలిగిద్ద రాఘవేందర్ గౌడ్, గునుగుర్తి రాజశేఖర్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, కొత్తూరు రాజశేఖర్, వెంకట్ చారి, పబ్బే మల్లేష్, ఎం ప్రణవ్ గౌడ్, ఏ నరేష్, ఎం రాజేష్ గౌడ్, బి శ్రీకాంత్ గౌడ్, ఇ పాండు, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా హనుమాన్ జయంతి సందర్భంగా

- అన్నదానం చేసిన మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా





షాద్నగర్ ప్రతినిధి మే 22 నగర నిజం హనుమాన్ జయంతి సందర్భంగా కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో బజరంగ్దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్,సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభిమాని పిలుపు మేరకు అఖికా కార్యక్రమంలో పాల్గొన్న

- అభిమాన నాయకుడు మెకానిక్ శ్రీను



వనపర్తి జిల్లా: నగర నిజం మే 23 వనపర్తి పట్టణం లోని తిరుమల కాలనీ లో నివాసం ఉండే తన అభిమాని అయిన మహ్మద్ ఖాజా తన కుమారుడి అఖికా కార్యక్రమం కి వనపర్తి పట్టణ 22 వార్డు నాయకుడు మెకానిక్ శ్రీనుని ఆహ్వానించగ గురువారం నాడు పిలుపు మేరకు మెకానిక్ శ్రీను తన మిత్రులు,అనుచరులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంకి మెకానిక్ శ్రీను హాజరవడంతో ఖాజా కుటుంబసభ్యులు చాలా ఆనంద పడ్డారు. ఇట్టి కార్యక్రమం లో మెకానిక్ శ్రీను తో పాటు వాజిద్ అలీ ఖాన్, అడ్వకేట్ శ్రీనివాసులు,మొహమ్మద్ రఫీ, గౌనికాడి యాదయ్య, వెంకటేష్,ఖాజా, సలీమ్, పాషా తదితరులు , అభిమానులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్లు

- నియోజకవర్గ అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంద్రమ్మ ఇండ్లు
- సమావేశం మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




కల్వకుర్తి: నగర నిజం మే 23 తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ మరియు భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, పేదలకు న్యాయం జరుగుతుందని, అర్హులైన పేదలందరికీ ఇండ్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, సుస్థిర పాలన అందించే దిశగా మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుస్థిర పాలన సాగుతుందని, కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ ముదిరాజ్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎమ్మార్వో, ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ మాజీ సర్పంచ్లు రాజేందర్ రెడ్డి, జంగయ్య, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, మండలంలోని మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ ఉపసర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళలు తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ వినాయక లారీ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

- లారీ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ మేయర్ అమర్ సింగ్



మేడిపల్లి,మే22(నగరనిజం):పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ నగర ప్రాంతమైన ఉప్పల్ డిపోలో నూతనంగా ఏర్పాటైన శ్రీ శ్రీ వినాయక్ లారీ అసోసియేషన్ ప్రారంభోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మేయర్ అమర్ సింగ్ దీప ప్రజ్వలన చేసి అసోసియేషన్ కార్యాలయాన్నిగురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ, లారీ డ్రైవర్లు,లారీ యజమానుల సంక్షేమానికి అసోసియేషన్ కృషి చేయాలని ఆకాంక్షించారు.రవాణా రంగంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలోనూ, డ్రైవర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలోనూ ఈ సంస్థ కీలక పాత్ర పోషించాలని సూచించారు.లారీ అసోసియేషన్ ఏర్పాటుతో డ్రైవర్లకు మెరుగైన సదుపాయాలుకల్పించడంతో పాటు,వారి హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమాన్ని సంఘ అధ్యక్షుడు మాధవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరప్ప సంఘ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పప్పుల అంజి రెడ్డి, మహేష్, బండారి రవి, వంగూరి పరమేశ్, తవిటి ప్రశాంత్ పాల్గొన్నారు.

# శ్రీరామ జయంతి సందర్భంగా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించిన

- మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు రణధీర్ గౌడ్, మాజీ బీజేపీ అధ్యక్షుడు ఎర్రబెల్లి నాగరాజ్ చారి,





షాద్నగర్ ప్రతినిధి మే 21.. కోత్తూరులో ఘనంగా హనుమాన్. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు రణధీర్ గౌడ్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాచారీ వీర హనుమాన్ విజయ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోపంతులు నాగరాజు శర్మ, జాండగూడెం రామకృష్ణ గౌడ్, మహేందర్ గుప్తా,కోమటి చందు,శేఖర్ గౌడ్,నరేష్ చారి, మురళి గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ శంకర్,బండి సుమన్, రాంజీ కుమార్,జుగేశ్ సింగ్, హర్ష యాదవ్, శేఖర్ గౌడ్, బజరంగ్ దళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## జాతీయ రహదారి 44 కాశ్మీర్ నుండి కన్యాకుమారి వెళ్లే రామాయపల్లి ఆర్ఓబి బ్రిడ్జి క్రింద భారీ వర్షానికి నిలిచిపోయిన నీళ్లు.

• భయాందోళనలో వాహనదారుల ప్రయాణాలు.



మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్: మండల పరిధిలోని జాతీయ రహదారి 44 కాశ్మీర్ నుండి కన్యాకుమారి వెళ్లే రామాయపల్లి ఆర్ఓబి బ్రిడ్జి క్రింద భారీ వర్షానికి బుధవారం రోజు నిలిచిన నీరు, జాతీయ రహదారి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో గత ఐదు సంవత్సరాల నుండి పని పూర్తి కాకపోవడంతో గ్రామస్తులు ప్రజాసంఘాలు, వాహనదారులు మంత్రి ,కేంద్ర మంత్రి, ప్రధాన మంత్రి దృష్టికి సమస్య తీసుకెళ్తామని. కాంట్రాక్టర్ మరియు జాతీయ రహదారి పిడి, అధికారుల నిర్లక్ష్యం వల్లే జాతీయ రహదారి రామయ్యపల్లి ఆర్ఓబిలో నీటి నిల్వ జరుగుతుందని గత 10 సంవత్సరాల నుండి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో 120 కోట్లు వీక్షించినప్పటికీ పని పూర్తి కాకపోవడం పై వాహనదారులు గ్రామస్తులు ప్రజాసంఘాల నాయకులు జాతీయ రహదారి కాంట్రాక్టర్ పై దుమ్మెత్తి పోస్తున్నారు. అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలో భారీ గుంతలు ఉండడంతో వాహనాలు చెడిపోయి యాక్సిడెంట్ లైవ్ మరణించిన ఘటనలు చాలా ఉన్నాయని జాతీయ రహదారి అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు మీడియాతో తెలిపారు .

## కీర్తిశేషులు ఉడెం నారాయణరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే ,22,(నగర నిజం): మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడెం శ్రీనివాస్ రెడ్డి తండ్రి కీర్తిశేషులు ఉడెం నారాయణ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం గురువారం గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కీర్తిశేషులు ఉడెం నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్.అనంతరం వారు మాట్లాడుతూ కీర్తిశేషులు ఉడెం నారాయణరెడ్డి ఒక రైతుగా ఒక క్రియాశీల కాంగ్రెస్ నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకొని గత సంవత్సరం పరమపదించారని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, కీర్తిశేషులు నారాయణరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు ఉడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్,పంజాల రమేష్ గౌడ్,గజ్వేల్ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, గుండు లక్ష్మణ్,అజ్గర్,సుఖేందర్ రెడ్డి, చెప్యాల శేఖర్,దయ్యాల యాదగిరి, శివులు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ చేరుకున్న మిస్ ఇంగ్లాండ్

• శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి నోవాటెల్ హొటల్ కు తరలించిన అధికారులు



రాజేంద్రనగర్, మే 22(నగరనిజం ప్రతినిధి):హైదరాబాద్ వేదికగా జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీల కోసం మిస్ ఇంగ్లాండ్ చార్లోట్ కాక్స్ హైదరాబాద్ చేరుకున్నారు. గురువారం నాడు ఎమిరేట్స్ 526 విమానంలో ఇంగ్లాండ్ నుండి హైదరాబాద్ చేరుకున్న మిస్ ఇంగ్లాండ్ చార్లోట్ కాక్స్ కు శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భారీ భద్రత మధ్యన ఆమెను నోవాటెల్ హొటల్ కు తరలించారు. రాష్ట్రంలోని హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీల కోసం ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన విశ్వ సుందరీమణులంతా ఒక్కొక్కరుగా ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నారు. మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నేపథ్యంలో భాగ్య నగరానికి తరలివస్తున్న విశ్వ సుందరిమణులకు తెలంగాణ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో అపూర్వ రీతిలో స్వాగతం పలుకుతున్నారు. ఇందుకోసం పర్యాటకశాఖ శంషాబాద్ విమానాశ్రయం లో ప్రత్యేక స్వాగత ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ చేరుకుంటున్న సుందరీమణులకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రభుత్వం స్వాగతం పలుకుతోంది.

## ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్



ములుగు మండలం, మే,22,(నగరనిజం): సింగన్నగూడ గ్రామంలో ఐకెపి సెంటర్ ని బిజెపి మండల నాయకుల తో కలిసి సందర్శించిన ములుగు మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది. కొనుగోలు సక్రమంగా జరుగుతున్నదా లేదా ఐకెపి సెంటర్ వద్ద ప్రభుత్వం తీసుకున్న ధాన్యాన్ని సకాలంలో రైతుకు డబ్బులు జమ అవుతున్నదా లేదా అని ఆరా తీయడం జరిగింది. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు ఎంతమంది రైతులు లబ్ది పొందారు అన్నారు. రైతులకు కావలసిన కనీస సదుపాయాలు అందుతున్నాయా లేదా అని సంబంధిత అధికారులతో మాట్లాడారు,అనంతరం రైతులతో కలిసి సమస్యలను చర్చించడం జరిగింది. అనంతరం ఆపరేషన్ సింధు విజయవంతమైన సందర్భంగా అదే గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఐ ఎన్ ఎస్ పి వెంకటేష్ ను కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది సైనికుల త్యాగాలను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట భాగ్యలక్ష్మి, మండల సీనియర్ నాయకులు నక్కహరి కృష్ణ, దుర్గం మహేష్ గౌడ్, బాబు ముదిరాజ్, గంగలబోయిన శ్రీకాంత్, ఆరే శ్రీకాంత్, ఇరుకుల ఆనంద్, నక్క ప్రవీణ్ గౌడ్, జోగని అరుణ్ కుమార్, ఎలిగేటి అను తదితరులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,22,(నగరనిజం): గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 05 మందికి ? 6,500/- వేల రూపాయల జరిమానా, ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్షగజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 05, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి 05 మందికి ? 6,500/- వేల రూపాయల జరిమాన, ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించారుజైలు శిక్ష పడిన వారి వివరాలుమోతె లక్ష్మణ్ తండ్రి బిక్షపతి, గ్రామం శ్రీగిరిపల్లి మండలం గజ్వేల్.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతు మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పేదల జీవితాలలో వెలుగులు నింపే దిశగా మెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రగతి వేగం పెంచాలి.

• సంక్షేమానికి దిక్సూచి తెలంగాణ.
• అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు.
• ఇందిరమ్మ రాజ్యం లో నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు
• సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారుల అభివృద్ధి ప్రగతిపై సమీక్షించిన
• మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు



మెదక్ బ్యూరో/ నగర నిజం : మే 22పేదల జీవితాలలో వెలుగులు నింపే దిశగా మెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాల ముమ్మర ప్రగతి సాధించాలని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అధికారులకు సూచించారు.గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , తో కలిసి వివిధ శాఖల అధికారులతో శాసనసభ్యులు సమీక్షించారు. విద్యా వైద్యం, వ్యవసాయం, తాగునీరు, సాగునీరు, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్యశాఖ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, వివిధ సంక్షేమ శాఖల వారి అభివృద్ధి సంక్షేమ పథకాలపై అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించి పేదలకు సంక్షేమ పథకాలు అందించే దిశగా కృషి చేస్తున్నామని అధికారులు శాఖల వారీగా ప్రజలకు అందించే కార్యక్రమాలను లక్ష్యాలను పూర్తి చేసి ప్రారంభించే దిశగా చూడాలన్నారు. సంక్షేమానికి చిరునామాగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని అన్నారు. మెదక్, రామయంపేట్ మున్సిపల్ కమిషనర్స్ మున్సిపాలిటీలలో పరిసరాల పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్య ధోరణిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమీషనర్స్ తీరు మార్చుకోకుండా వ్యవహరిస్తున్నారని, ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ఉపేక్షించేది లేదన్నారు. . మరలా ఒకసారి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షిస్తామని అప్పటివరకు అభివృద్ధి సంక్షేమలో ముమ్మర ప్రగతి కనపడాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్షల ద్వారా అధికారులకు సూచనలు సలహాలు అందిస్తున్నామని శాసనసభ్యులు సమావేశంలో చర్చించిన అంశాలను క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలను నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి

• సీఎం కు ఘనంగా స్వాగతం పలుకుదాం
• వైద్య ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
ఈనెల 23 న సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి అయినట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.
• జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కార్ ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, శాసనసభ్యులు సంజీవరెడ్డి తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.
• హెలిపాడ్ ను,సీఎం చేతుల మీదుగా ప్రారంభించే బసవేశ్వర విగ్రహం, నిమ్జ్ రోడ్, కేంద్రీయ విద్యాలయ భవనం,సభ స్థలంను పరిశీలించారు.



మెదక్ బ్యూరో/ నగర నిజం:గురువారం,సంగారెడ్డి జిల్లా.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హెలిప్యాడ్ పనులు, ప్రజా వేదిక సభ వేదిక, వి ఐ పి గ్యాలరీ, మీడియా గ్యాలరీ ,వాహనాల పార్కింగ్ పనులు, రూట్ల వారీగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రణాళిక వివరాలు, గ్రీనరీ, స్టేజి ఏర్పాట్లు, స్టేజి అలంకరణ, పరిశుభ్రత, మిషన్ భగీరథ త్రాగునీరు, టాయిలెట్స్ అన్ని పనులు పూర్తి అయ్యాయన్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎస్పీ పంకజ్ పరితోష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ఆర్డీవోలు,జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులుపాల్గొన్నారు.

## 24 న తూప్రాన్ గంగమ్మ బోనాలు నిర్వాహణకు భారీ ఏర్పాట్లు, ప్రముఖులు రాక

• మత్స్య శాఖ పట్టణ అధ్యక్షులు, రాష్ట్ర ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవేందర్



మెదక్ బ్యూరో/నగర నిజం తూప్రాన్, మే,22.మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని శ్రీ గంగమ్మ తల్లి బోనాల జాతర ఈనెల 24 తేదీన జరుపుకుంటున్నామని గంగపుత్ర సంఘం అధ్యక్షులు మత్స్య శాఖ డైరెక్టర్ గడప దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా గడప దేవేందర్ మాట్లాడుతూ తూప్రాన్ పెద్ద చెరువు కట్ట కొమ్ము పై వెలసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా ప్రతి ఏటా బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నామని తెలిపారు. 24వ తేదీ శనివారం తూప్రాన్ పెద్ద చెరువు కట్ట గంగమ్మ తల్లి బోనాల మహోత్సవాలు రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ గంగమ్మ తల్లి బోనాలకు పార్టీలకు కులాలకు అతీతంగా వచ్చి విజయవంతం చేయాలని కోరారు. గంగమ్మ తల్లి ఆశీస్సులు తూప్రాన్ పట్టణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అందరూ ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని గంగమ్మ తల్లిని యొక్క ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు ఏర్వ శీను, గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి కోటయ్య, యాదగిరి, పోచయ్య యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు



మెదక్ బ్యూరో /నగర నిజం: నర్సాపూర్ :మండలం చిన్న చింత కుంట గ్రామ సమీపంలో ఉన్న జల హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## జిల్లాలోని మొత్తం 498 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 120 ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలును పూర్తిగా ముగించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/నగర నిజం:మే 22గురువారం టేక్మాల్ మండల కేంద్రంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ముందుగా .. కొనుగోలు ప్రక్రియ ను పర్యవేక్షణ చేసి... తేమ శాతం వచ్చిన ధాన్యన్ని వేగవంతం గా కొనుగోలు జరపడం... ట్యాగ్ చేసిన మిల్లులకు తరలిస్తున్న తీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

**• ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ**

మెదక్ జిల్లా ధాన్యం కొనుగోలు లో గణనీయమైన వృద్ధి దిశగా ముందుకు పోతున్నట్లు చెప్పారు.ఈరోజు వరకు 2.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, గత సంవత్సరం ఇదే సమయం ఇదే రోజు వరకు 2.22 లక్షల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసినట్లు వివరించారు.గత సంవత్సరంతో పోలిస్తే 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికంగా మరియు త్వరగా కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు.అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని గడిచిన వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి 100 లారీలను అదనంగా సమకూర్చుకొని, ఈరోజు నుంచి సిద్దిపేట జిల్లాకు మరో 50 లారీలను సిద్ధం చేసుకుని మొత్తం 730 లారీల ద్వారా కొనుగోలు కేంద్రాల ధాన్యం తరలించడానికి అందుబాటులో ఉంచామని చెప్పారు.వర్షాలను దృష్టిలో పెట్టుకుని సిద్దిపేట జిల్లాకు 30వెయ్యి మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.జిల్లాలోని మొత్తం 498 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 120 ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలను పూర్తిగా ముగించినట్టు తెలిపారురైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటూ జిల్లాలో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు.

## చీపుర్లు కాదు...

- **బిఆర్ఎస్ నేతలను చెప్పులతో కొట్టే రోజులు త్వరలోనే...!**
- **వరి వేస్తే "ఉరి" అన్న బిఆర్ఎస్ నేతలకు సిగ్గుండాలి**
- **గ్రామాల్లో తిరగడం కాదు,**
- **దమ్ముంటే కేసీఆర్ హౌజ్ వీడేలా చేయండి**
- **ఏకకాలంలో రూ 2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ కే దక్కింది**
- **కాళేశ్వరం అవినీతితో కెసిఆర్ జైలుకెళ్లడం ఖాయం**
- **అందుకే... అన్నదాతలను రెచ్చగొడుతున్న పనికిమాలిన నేతలు**
- **కేవలం మూడు రోజుల్లోనే... రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు**
- **గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే,22,(నగర నిజం): జిల్లా యంత్రాంగం ప్రత్యేక కృషితో ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతూ మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తుండగా, పనికి మాలిన బిఆర్ఎస్ నేతలు రైతులను రెచ్చగొడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపిస్తుండగా, జీర్ణించుకోలేని కొందరు నేతలు గతాన్ని మరిచి దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నేతలను చీపుర్లు, చెప్పులతో కొట్టడం ఖాయమని అన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ప్రజాధనాన్ని గత 18 నెలలుగా వేతనం, ఇతర అలవెన్సులు పొందుతూ గజ్వేల్ ప్రజలను పట్టించుకోవడంలేదని ఎద్దేవా చేశారు. అయితే ప్రతిపక్ష నేత హోదా కలిగిన ఆయనను బయటకు తేలేని ఈ దద్దమ్మ నేతలకు కాంగ్రెస్ సర్కార్, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదని నిలదీశారు. వరి వేస్తే ఉరే అన్న బిఆర్ఎస్ నేతలు, ఇప్పటి ఎమ్మెల్సీ, అప్పటి కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని ముందు నిలదీసి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రావాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రైతులు సంతోషంగా ఉండడాన్ని జీర్ణించుకోలేని గజ్వేల్ బిఆర్ఎస్ నేతలు తమ ఉనికి కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుండగా, కాళేశ్వరం అవినీతితో కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమని తెలిపారు. గత పదేండ్ల కాలంలో కేసీఆర్ కేవలం రూ లక్ష రుణమాఫీ చేయకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ రెండు లక్షలు పంట రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించి రూ లక్షల కోట్లు దోచుకున్న కెసిఆర్ కుటుంబానికి గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అండగా నిలుస్తుండడాన్ని ప్రజలు గుర్తించాలని చెప్పారు. గజ్వేల్ లోని అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వలేని ఈ పనికిమాలిన నేతలు ఏ ముఖం పెట్టుకొని తిరుగుతున్నారని ప్రశ్నించారు. అయితే గజ్వేల్ అభివృద్ధి, ముంపు బాధితులు, నిర్వాసితుల పేరిట జరిగిన వందల కోట్ల అవినీతిపై త్వరలోనే ఫిర్యాదు చేసి దర్యాప్తు జరిపిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో కమిషన్ల కోసం గ్రూపులు కట్టిన ఈ నేతలు గ్రామాల్లో తిరుగుతుండడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి కర్ణకార్ రెడ్డి యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజక వర్గ అధ్యక్షుడు అజహర్ గడేపల్లి శ్రీను జంగం రమేష్ గౌడ్ అజ్గర్ లక్ష్మణ్ చెప్పాలా శేఖర్ సురేష్ కొండల్ రెడ్డి బాబూ తదితరులు పాల్గొన్నారు

## కూచారంలో గ్రామసభ..



మెదక్ బ్యూరో/నగర నిజం: కూచారం లో యం పి ఓ గారి అధ్యక్షతన గ్రామ సభ గ్రామ సభలో పాల్గొన్న సెక్రటరీ శ్రీనివాస్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ నర్సింలు గౌడ్ కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి తదితరులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ రఘు మరియు విలేజ్ కోఆప్షన్ మెంబర్ ఇమ్మానియేల్ మరియు గ్రామ పెద్దలు మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు

## మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్‌కు మాతృ వియోగం



- **అనారోగ్యంతో మృత్యువాత పడ్డ మేకల కమలమ్మ**
- **మేకల కమలమ్మ సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నేతలు**

రాజేంద్రనగర్, మే 22(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ తల్లి మేకల కమలమ్మ అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మేకల కమలమ్మ.... గురువారం ఉదయం కన్నుమూసింది. మేకల కమలమ్మ మృతి పట్ల రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, పార్టీ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా,కొడిగంటి చంద్రారెడ్డి, రాచమల్ల యాదగిరి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఎస్. బీ కరుణాకర్ గౌడ్ (శంషాబాద్ సహకార బ్యాంక్ మాజీ చైర్మన్), బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్(మాజీ ఎంపిటిసి), భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చింతల నందకిషోర్ గుప్తా,బీఆర్ఎస్ సీనియర్ నేతలు మంచర్ల మమత శ్రీనివాస్ (నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్),చిన్న గండు రాజేందర్, బైరమోని మల్లేష్ ముదిరాజ్,దీపా మల్లేష్ ముదిరాజ్, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, ఆర్. కేరమేష్,బాబు రమేష్, జల్లపల్లి శ్రీనివాస్ తదితర నాయకులు మేకల కమలమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు మాజీ కౌన్సిలర్ మేకల కమలమ్మ కుమారుడైన మేకల వెంకటేష్ ముదిరాజ్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామ ప్రసన్నాంజనేయ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు





కొత్తపేట్/నగర నిజం : కొత్తపేట్ డివిజన్ పరిధిలోని శ్రీ రామలింగేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 7 లో కొలువైన శ్రీరామ ప్రసన్నాంజనేయ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం నాడు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా ఉదయం నుండి విజయ గణపతి స్వామి అభిషేకము, శ్రీ ప్రసన్నాంజనేయ పంచామృత అభిషేకం, 108 కలశాలతో కుంభాభిషేకం, అన్నదాన ప్రసాద వితరణ, సాయంత్రం అర్చనలు, హారతులు, కాలనీ పురవీధుల్లో హనుమాన్ శోభాయాత్ర ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా ఇదే విధంగా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తామని అన్నారు. ఒక హనుమాన్ జయంతే కాకుండా ప్రతి పండుగను కూడా ఎంతో ఐక్యమత్యంగా కాలనీవాసులు, ఆలయ సభ్యులు నిర్వహించుకుంటామని అన్నారు. తమకు అన్ని విధాలుగా సహకరిస్తున్న దాతలకు భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆ ఆంజనేయ స్వామి దయ వల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దారివేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీశైలం దోర్నాలలో జాంబావ సేన ఆత్మీయ సమ్మేళనం





జాంబవసేన వ్యవస్థాపాక అధ్యక్షులు దారివేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీశైలం దోర్నాలలో జాంబావ సేన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం డోర్నలలో త్వరలో నిర్మించ తలపెట్టిన జాంబ విగ్రహా పనులు ప్రారంభించిన తర్వాత ఏర్పాటు చేసిన సమావేశం బోసుపల్లి ప్రతాప్ బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ త్వరలో జాంబ విగ్రహా పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ఆ మహా యజ్ఞం లో మా వంతు సహాయసహకారాలు ఎల్లపుడు వుంటాయాని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో ప్రముఖ జాతీయవాది మదన్ గుప్త గారు బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్ బిజెపి జిల్లా ఎస్సిమోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ తంగిరాల సీతారామ్ రెడ్డి శిల్పి నర్సింహా హరికృష్ణ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE